ప్రభుత్వ డిగ్రీ కళాశాల : చేబ్రోలు
NAAC WITH B GRADE
(ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాల)
చేబ్రోలు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. ఇండియా.

శ్రీ వై.కె.ఆర్ & కె ప్రభుత్వ డిగ్రీ కళాశాల : కోవూరు
(విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాల)
కోవూరు, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్, ఇండియా.


# భావవీణ ప్రత్యేక సంచిక

Journal of Literary, Culture & Language Studies

Vol. 19 - Issue. 3 - Spl. Edition - March 2022 - ISSN No. : 2456-4702


# తెలుగు సాహిత్యం - మహిళ

## అంతర్జాల జాతీయ సదస్సు
3 - 4 మార్చి 2022



నిర్వహణ :

తెలుగు అధ్యయన శాఖ, IQAC మరియు మహిళా సాధికార విభాగాలు

ప్రభుత్వ డిగ్రీ కళాశాల : చేబ్రోలు, గుంటూరు జిల్లా.

శ్రీ వై.కె.ఆర్ & కె ప్రభుత్వ డిగ్రీ కళాశాల : కోవూరు, నెల్లూరు జిల్లా.

# Contents (విషయ సూచిక)


| | | | |
|---|---|---|---|
| 1. | మొల్ల రామాయణం - స్త్రీ పాత్ర చిత్రణ | - ఆచార్య ఎం. రామనాథంనాయుడు | 14 |
| 2. | ఆంధ్ర కవయిత్రులు - కవితా దృక్పథం | - డా॥. డి. ఉదయకుమారి | 19 |
| 3. | పాతివ్రత్య ధర్మానికి ప్రతీక - సీత | - డా॥. వి. శ్రీదేవి | 24 |
| 4. | అనాది నుండి ఆధునికం వరకు భారతీయ మహిళ | - డా॥. సి.పి. లక్ష్మీ ప్రసూన | 28 |
| 5. | ప్రకృతి వైద్యరంగంలో మహిళా రత్నాలు | - డా॥. టి.మోహనశ్రీ | 33 |
| 6. | భారతంలో శకుంతల | - డా॥. ఎ. బాలకృష్ణ | 36 |
| 7. | ఆంధ్ర మహాభారతం - శర్మిష్ఠ, దేవయాని | - డా॥. దేవినేని జ్యోతమ్మ | 39 |
| 8. | విశ్వనాథ నవలల్లో యోగినీ స్త్రీలు - పరిశీలన | - ఆతుకూరి వేంకటేశ్వర్లు(యోగి) | 44 |
| 9. | ఆత్మచరితము : విశేషాంశాలు | - డా॥. శిరీష ఈడ్పుగంటి | 48 |
| 10. | డా॥ వి. చంద్రశేఖరరావు కథలు - స్త్రీ చైతన్యం | - డా॥. కడియాల వెంకటరమణ | 53 |
| 11. | మొల్ల రామాయణంలో సీత సాధికారత | - డా॥. కొత్తిరెడ్డి మల్లారెడ్డి | 56 |
| 12. | మహిళా లోకానికే ఆదర్శం - 'సీతాదేవి' | - డా॥. కసుకుర్తి. ఈశ్వరమ్మ | 59 |
| 13. | గుండెల్ని పిండేసే స్త్రీల వ్యథ 'తాయమ్మ కథ' | - డా॥. ఎం. హరికృష్ణ | 62 |
| 14. | స్వాతంత్ర్యం తెలుగు స్త్రీల పాత్రలు | - డా॥. పి. ఎస్. మైథిలి | 67 |
| 15. | సంస్కృతి మాయాజాలంలో మహిళా చైతన్యం | - డా॥. పి. ఎ. సత్యనారాయణ | 70 |
| 16. | 'రక్త స్పర్శ' కవుల కవిత్వం - స్త్రీ దృక్పథం | - భూక్యా కాశీరామ్ | 73 |
| 17. | దళిత స్త్రీ వాదం | - డా॥. సి. హెచ్. శ్యామలకుమార్ | 78 |
| 18. | మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ విరచిత శ్రీ వెంకటాచల ... | - డా॥. కొయ్యా శ్రీనివాసులు | 82 |
| 19. | 'వెండిమేఘం' నవల - ముస్లిం స్త్రీ సామాజిక జీవనం | - డా॥. లింగాల మంగమ్మ | 87 |
| 20. | నాగప్పగారి సుందర్రాజు కథల్లో మహిళ - లైంగిక వివక్ష - అత్యాచారాలు | - డా॥. మల్లెల నాగరాజు | 92 |
| 21. | కృష్ణరాయబారంలో ద్రౌపది పలుకులు | - డా॥. మల్లెపోగు మాదన్న | 95 |
| 22. | శివారెడ్డి కవిత్వంలో స్త్రీ | - డా॥. మోకా ప్రతాప్ | 98 |
| 23. | మాలతీ చందూర్ నవలల్లోని - మహిళల పాత్రలు | - డా॥. ఎం. ప్రభావతి | 102 |
| 24. | వంటింటి సూర్యోదయాలలో స్త్రీల వెతలు | - డా॥. మురాడి శ్యామల | 107 |
| 25. | రామభద్రాంబ జీవితం - సాహిత్యం | - యస్. విద్యాసాగర్ | 109 |
| 26. | ప్రాచీన సాహిత్యంలో మొల్ల | - డా॥. పి. చైతన్య | 118 |
| 27. | ప్రసిద్ధ పౌరాణిక నాటకాలలో "మహిళ" | - డా॥. చుక్కా యశోద | 120 |
| 28. | భాగవతంలోని స్త్రీ పాత్రలు - విశ్లేషణ | - డా॥. ఇ. వాసు | 123 |
| 29. | నన్నయ అరణ్య పర్వం - దమయంతి వ్యక్తిత్వం | - డా॥. ఈతకోట ఈశ్వర రావు | 126 |

| | | |
|---|---|---|
| 30. ఓల్గా రాజకీయ కథలు - స్త్రీవాదం | - డా॥. కె. సుజాత | 131 |
| 31. తెలుగు సినిమా పాటల్లో స్త్రీ | - డా॥. చింతల రాకేశ్ భవాని | 134 |
| 32. స్త్రీల పట్ల స్త్రీ వాద కవిత్వ దృక్పథం | - డా॥. బి. భవాని | 138 |
| 33. ప్రాచీన సాహిత్యము - ధీర వనితలు | - డా॥. వాసిరెడ్డి భవాని | 140 |
| 34. పరిపూర్ణతకు స్త్రీకారం - సాహితీ వివేచన | - డా॥. పి. విజయకుమార్ | 145 |
| 35. ఆధునిక కవిత్వంలో మహిళ - డా॥. అద్దేపల్లి రచనల్లో ఆవేదన | - డా॥. టేకుమళ్ళ వెంకటప్పయ్య | 150 |
| 36. తెలంగాణ తొలి తరం కథల్లో మహిళా చైతన్యం | - డా॥. తత్వాది ప్రమోద కుమార్ | 154 |
| 37. 'వాణిశ్రీ' నవల - స్త్రీ పాత్రలు | - డా॥. కటుకం శారద | 159 |
| 38. స్త్రీవాద దృక్కోణంలో ఆడియో గీతాలు | - పి. అనిల్ కుమార్ | 164 |
| 39. విశ్వభారతి నవల - భారతి పాత్ర ప్రస్థానం | - యస్. గంగాధర రెడ్డి | 170 |
| 40. డా॥ వి.చంద్రశేకరరావు కథలు - దళిత మహిళ జీవిత చిత్రణ | - పి. ఇందిర | 174 |
| 41. "ఆశల అంచులో" నాటిక - స్త్రీ పాత్రల ఉద్భోధ" | - ఓబిలి వెంకటయ్య | 178 |
| 42. ఓల్గా రాజకీయ కథలు - స్త్రీ | - షేక్ షానాజ్ బేగం | 182 |
| 43. చిల్లర దేవుళ్ళు నవలలో మహిళ | - యస్. రజిత | 187 |
| 44. ద్రౌపది జీవితంలోని ప్రధాన ఘట్టాలు - ఎదుర్కొన్న తీరు | - కే. హరీష్ కుమార్ | 189 |
| 45. మహాభారతంలో సహనం కలిగిన స్త్రీమూర్తులు | - డా॥. బి. మేరికుమారి | 194 |
| 46. కాలువ మల్లయ్య గలుమ కథలో స్త్రీ పాత్రల విశ్లేషణ | - ఎ. నిరోష | 196 |
| 47. కోటి నదులు నవల - త్రివేణి పాత్ర చిత్రణ | - ఎం. పవన్ కుమార్ రెడ్డి | 198 |
| 48. 'చిత్రభారతం'లో 'రంభ' పాత్ర చిత్రణ | - డా॥. రాంభట్ల వేంకటరాయశర్మ | 201 |
| 49. రామాయణంలో స్త్రీ పాత్రలు - సుమిత్ర, సీత, త్రిజట | - జి. యమ్. మల్లేశ్వరి | 206 |
| 50. చీకటి ముడులు నవల - స్త్రీ జీవితం | - గంటెపోగు రత్నకుమారి | 209 |
| 51. ఇంద్రగంటి జానకీబాల కథలలో మగువ | - దారపురెడ్డి కనకమహాలక్ష్మి | 211 |
| 52. "అతడు - ఆమె"లో ఆమె పాత్ర | - డా॥. పసుపులేటి నాగమల్లిక | 214 |
| 53. అరణ్యకృష్ణ కవిత్వంలో - ఆమె | - డా॥. సుంకర గోపాల్ | 216 |
| 54. వేమన శతకం - స్త్రీ | - డా॥. కలవకుంట ఈశ్వరబాబు | 219 |
| 55. రామాయణంలో మహిళల పాత్ర | - డా॥. ఆర్. అరుణాదేవి | 222 |
| 56. ఆంధ్ర మహాభారతం - స్త్రీ పాత్ర చిత్రణ పరిశోధన పరిధి - పరిమితి | - బలిజేపల్లి విజయలక్ష్మి | 225 |
| 57. జాషువా రచనల్లో స్త్రీ | - డా॥. ఎల్. కస్తూరి | 229 |
| 58. ప్రబంధ సాహిత్యం - మహిళ | - తేలు వెంకటకుమారి | 233 |
| 59. ఐతిహాసిక నారీమణుల మాతృ సందేశం | - వడ్డాది బాలగాయత్రీ | 237 |
| 60. మహాభారతం - స్త్రీ పాత్ర చిత్రణ | - జక్కె పద్మ | 240 |

| | | |
|---|---|---|
| 61. వాల్మీకి రామాయణంలో మంథర | - ఏ. మృణాళిని | 243 |
| 62. రాయలసీమ కథలు - దళిత స్త్రీ పాత్రల విశ్లేషణ | - యం. భైరవేశ్వర | 246 |
| 63. రాయలసీమ కథలు - స్త్రీ | - యం. శోభారాణి | 249 |
| 64. స్త్రీవాదం - భాష, అభివ్యక్తి రీతులు | - యం. కోటిశ్వరులు | 252 |
| 65. ఆంధ్ర మహాభారతంలో గాంధారి | - కోష్టు గోవిందరావు | 258 |
| 66. అడకత్తెర నవల - అన్నపూర్ణ పాత్ర చిత్రణ | - బి. రాజశేఖర్ | 262 |
| 67. 'ఇంద్రగంటి' వారి 'జీవనరాజకీయం'లో ప్రతిబింబించే స్త్రీవాద దృక్పథం | - దాసరి రమేష్ | 265 |
| 68. భారతీయ సంస్కృతిలో స్త్రీ | - ఎక్కలదేవీ మోహనకృష్ణ భార్గవ | 267 |
| 69. ఆంధ్ర మహాభారతం ద్రౌపది | - కాకర్ల చిన్న ఓబులేసు | 271 |
| 70. సత్య నిరూపణలో మేటి మన శాకుంతల | - బి. సైదారావు | 274 |
| 71. కంబరామాయణం - సీత సుందరకాండ | - చక్రహరి రమణ | 278 |
| 72. పాల్కూరి సోమనాథుని సాహిత్యంలో - స్త్రీ | - బూర్గుల స్వరూప | 281 |
| 73. మొల్ల రామాయణము - పాత్రల చిత్రణ | - డా॥. బి. మల్లికార్జున రాజు | 283 |
| 74. రాయలసీమ కథ - శ్రామిక మహిళ | - తమ్మిశెట్టి వెంకటనారాయణ | 286 |
| 75. విషాద మాధవి పద్యకావ్యం - స్త్రీ వాదం | - తంగి ఓగేశ్వరరావు | 291 |
| 76. ఆంధ్ర మహాభారతం - స్త్రీ పర్వం (గాంధారి పాత్ర చిత్రణ) | - డా॥. గుంటుపల్లి గౌరి | 297 |
| 77. యోగి వేమన శతకంలో వర్ణించబడిన స్త్రీ | - డా॥. రత్నశేఖర్ కట్టెపోగు | 302 |
| 78. రామాయణకాలంలోని మహిళ | - డా॥. దండెబోయిన పార్వతీదేవి | 307 |
| 79. 'వొంతు' కథల సంపుటి - స్త్రీల సమస్యల చిత్రణ | - డా॥. పి. జయచంద్రుడు | 311 |
| 80. భారతంలోని ద్రౌపది భూలోక లక్ష్మి | - యం. భీమయ్య | 315 |
| 81. నేలదిగిన వాన నవల - స్త్రీ పాత్రలు | - డా॥. జి. పార్వతి | 319 |
| 82. పాలగుమ్మి కథల్లో స్త్రీ | - డా॥. నల్లపనేని విజయలక్ష్మి | 323 |
| 83. జ్ఞాన తులసి "కౌసల్య" | - డా॥. శ్రీపాద సీతామహాలక్ష్మి<br>సత్యవతీ పేరమాంబ | 327 |
| 84. ధీరనాయిక రుక్మిణి | - డా॥. జి. వెంకటలక్ష్మి<br>- గంజి శశిధర్ | 331 |
| 85. మట్టి మొగ్గలు కథా సంపుటి - స్త్రీ జీవన చిత్రణ | - డి. విశ్వనాథ్ | 334 |
| 86. పోతన భాగవతంలోని ధీరోదాత్త ప్రజ్ఞా స్త్రీమూర్తుల ... | - కె. మాధవి | 337 |
| 87. "తొలి కథకురాలు - భండారు అచ్చమాంబ" | - పట్ర గాయత్రి | 341 |
| 88. కిన్నెరసాని పాటల్లో స్త్రీ జీవిత చిత్రణ | - డా॥. వై. వి. సిహెచ్. లీలాపద్మజ | 350 |
| 89. అనంత కథానిక భీష్ముడు సింగమనేని కథలు-స్త్రీ అస్తిత్వ స్పృహ | - డా॥. బత్తుల అశోక్ కుమార్ | 353 |

| | | |
|---|---|---|
| 90. స్త్రీవాద సాహిత్యానికి ''ఆరంజ్యోతి'' - ఓల్గా | - కప్పల శ్రీరాములు | 359 |
| 91. మాజేటి జయశ్రీ కథల్లో - మహిళ | - ఎస్. శశికళ | 363 |
| 92. శతక సాహిత్యం - స్త్రీ | - డా॥. పి. రమాదేవి | 368 |
| 93. గురజాడ అప్పారావు గారి 'కన్యాశుల్కం' నాటకం - మధురవాణి.. | - డా॥. బి. సరస్వతి &<br>- డా॥. జి. శ్రీనివాస్ | 372 |
| 94. కార్యనిర్వహణాధికారిగా మార్గదర్శకత్వం వహించగల స్త్రీ మూర్తి తార | - డా॥. గోపవరం పద్మప్రియ | 375 |
| 95. బండి నారాయణస్వామి కథానికలు - స్త్రీ అస్తిత్వస్పృహ | - డా॥. జెన్నే యోగీశ్వరనాయుడు | 379 |
| 96. ''రాముడుండాడు - రాజ్జి వుండాది'' - వెనుకబడిన కులాల వృత్తి జీవనం'' | - డా॥. యమ్. విజయశ్రీ | 383 |
| 97. విస్మృత ధీర - యశోబుద్ధ | - డా॥. జి. స్వర్ణలత | 385 |
| 98. ముదిగంటి సుజాతా రెడ్డి ''మరో మార్క్స్ పుట్టాలె!'' కథలు-మహిళా దృక్పథం | - జె. కోమలా ప్రియదర్శిని | 389 |
| 99. ఆధునిక సాహిత్యంలో డా॥ జోత్స్న ప్రభగారి కవిత్వ 'కలల పరిమళం'-పరిశీలన | - అలువాల మహేందర్ | 391 |
| 100.సాహితీ రుద్రమ ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ | - డా॥. వి. శ్రీదేవి | 395 |
| 101. మార్క్సిస్టు దృష్టిలో మహిళ | - డా॥. మానమ మునిరత్నం | 404 |
| 102.సుల్తానీ నాటకం-లంబాడి స్త్రీ జీవిత చిత్రణ | - డా॥. పి.భగ్గు నాయక్ | 410 |
| 103.మైదానం రాజేశ్వరి | - లలిత సాహుకారు | 415 |
| 104.ముస్లిం మైనారిటీ కథా సాహిత్యంలో - మహిళ | - డా॥. ఎం. ఫామిద బేగం | 417 |
| 105.స్త్రీశక్తి ప్రతీక - ఉభయభారతి | - డా॥. యస్. దివిజాదేవి | 421 |
| 106.షెహనాజ్ కథల్లో - సర్దుబాటు | - డా॥. సిరిగిరెడ్డి గంగాదేవి &<br>- ఆచార్య కొలకలూరి మధుజ్యోతి | 425 |
| 107.''రామకథను మలుపు తిప్పిన మహిళలు'' | - యం. ప్రదీప్ | 427 |
| 108.1990 దశకపు పూర్వ తెలుగు కథ - దళిత మహిళ | - డా॥. జంపాల అనూరాధ | 429 |
| 109.ఆంధ్ర మహాభాగవతము - మహిళ | - డా॥. కె.వి. సత్యనారాయణ | 432 |
| 110. ఆంధ్ర మహా భారతము - కుంతి మాతృత్వము | - డా॥. భూక్య జ్యోతి | 437 |
| 111. రామాయణంలో మహిళల పాత్ర | - డా॥. ఆర్. అరుణాదేవి | 440 |
| 112. 90 వ దశకంలో స్త్రీవాదం - మహిళ | - డా॥. పత్తూరి శ్రీనివాసులు &<br>- డా॥. కె. బలరామ్ | 443 |
| 113. ఐతిహాసిక నారీమణుల మాతృ సందేశం | - వడ్డాది బాలగాయత్రీ | 446 |
| 114. కవయిత్రి షాజహాన కవిత్వం - ముస్లిం మహిళల వేదన | - బసవరాజప్ప | 449 |
| 115. ఆధునిక తెలుగు సాహిత్యంలో మహిళ స్థానం, ప్రస్థానం | - ఆచార్య ఎన్. వి. కృష్ణారావు | 453 |
| 116. ''గురజాడ కన్యాశుల్కం - మధురవాణి పాత్రోన్మీలనం'' | - డా॥. కె. సురేష్ కుమార్ | 458 |
| 117. మహాభారతం కథలో ప్రత్యక్ష సంబంధం ఉన్న స్త్రీల పాత్రల | - డా॥. మల్లెపొగు వెంకటలక్ష్మమ్మ | 461 |
| 118. ఎండపల్లి భారతి కథలు - మహిళ | - డా॥. వి. వింధ్యవాసినీ దేవి | 465 |

BHAVAVEENA *Spl. Issue*
Vol. 19, Issue. 3, March 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# కార్యనిర్వహణాధికారిగా మార్గదర్శకత్వం వహించగల స్త్రీ మూర్తి తార

- డా॥. గోపవరం పద్మప్రియ, తెలుగు అధ్యాపకురాలు, పి.ఆర్.ఆర్. & వి.ఎస్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల,
విడవలూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

కూజంతం రామ రామేతి మధురం మధురాక్షరమ్
ఆరుహ్య కవితాశాఖం వందే వాల్మీకి కోకిలం.

వాల్మీకి రామాయణం విశ్వజనీనమైన కావ్యం. ఈ గ్రంథం భారతీయ సంస్కృతినీ, సమగ్ర మానవ జీవన విధానాన్నీ శ్రీరామ చరితం ద్వారా అత్యంత సుందరంగా ఆవిష్కరించింది. దేశ విదేశాల్లో దీనికి కల జనాదరణ అనన్య సామాన్యం. యుగాలు గడిచినా, తరాలు, అభిరుచులు మారినా పాఠకుల్లో రామాయణం పట్ల మక్కువ ఏమాత్రం చెక్కుచెదరలేదు. వివిధ భాషల్లోనూ, విశేషించి తెలుగులోను నేటికి రామాయణం ఆధారంగా అనేక ప్రక్రియలు వెలువడుతున్నాయి. దీనికి కారణం ఆ రచనలో లోకోత్తరమైన శైలి ఉంది. శబ్దాల పోహళింపులో పాఠకుణ్ణి మైమరపించే సొగసు ఉంది. పాత్ర చిత్రణలో అంతులేని సొగసు, నిబద్ధత, ఏకాగ్రత కన్పిస్తుంది.

రామాయణంలోని స్త్రీ పాత్రలన్ని పరిశీలిస్తే అందరిలోను వివేకం, విజ్ఞత, సహనం, భావోద్వేగం, సమయస్ఫూర్తిలో నేటి నారీలోకానికి, సమాజానికి మార్గదర్శకంగా లభిస్తాయి. ఈ లక్షణాలతో పాటు రామాయణంలోని వాలి భార్య కార్యనిర్వహణాధ్యక్షురాలిగా కూడా కన్పిస్తుంది. తార పాత్ర చిత్రణలో మరో ప్రత్యేకత ఉంది. ఈమె మాటల ద్వారా చేతల ద్వారా ఆమె మనస్తత్వం, వ్యక్తిత్వం ప్రస్ఫుటం కావడం సహజమే. అంతకు మించి ఇతరులు ఆమె గురించి మాట్లాడే విధానం ఆమె వ్యక్తిత్వ విశిష్ఠతను బోధపరుస్తుంది.

వాలి సుగ్రీవుల కథ అందరకు విదితమే. వీరి కథలో 'తార' కీలక పాత్ర పోషిస్తుంది. వాలిని సుగ్రీవుడు యుద్ధానికి ఆహ్వానించినప్పుడు ఆమె ఎంతో ముందు చూపును బంధుజనం పట్ల అభిమానాన్ని ప్రదర్శిస్తుంది. వాలిని ''నీ బలం లోకానికతంకూ తెలుసు. నీకు శత్రువులు ఎవరూ లేరు. నిన్ను యుద్ధానికి రమ్మని రెచ్చగొడుతున్నవాడు సుగ్రీవుడే..... నిన్ను గెలవడం సాధ్యం కాదని తెలిసే యుద్ధానికి పిలిచాడు. నీ చేతిలో చావు దెబ్బలు తిని పారిపోయాడు. అటువంటి వాడు మళ్ళీ యుద్ధానికి వచ్చాడంటే అనుమానించాలి. అతని కంఠ ధ్వనిలో ధైర్యం, గెలుస్తాననే నమ్మకం ఉన్నాయి. అతడు తన బలాన్ని నమ్ముకుని ఎదుర్కొనేందుకు రాలేదు. వేరొకరి సహాయాన్ని నమ్ముకుని ఇలా వచ్చాడు కుమారుడు అంగదుడు గూఢాచారుల వల్ల విన్న మాటలు నాకు చెప్పాడు. ఇక్ష్వాకు వంశీయులు ఈ అడవిలో నీ తమ్ముడిని వెదుక్కుంటూ వచ్చారని, వారిని జయించడం ఎవరివల్ల గాదని చెప్పాడు''.అని హితవు చెప్పింది. తన మాటను త్రోసిపుచ్చుతాడని తనవి ఊహకాదని గూఢాచారుల వల్ల తెలుసుకున్న విషయాన్ని వివరిస్తున్నానని తెలిపింది. రాజ్యపాలనలో ఎప్పటికప్పుడు రాజ్యం చుట్టు ప్రక్కలు ఏమి జరుగుతుందో తెలుసుకోవడం ఒక వీరుని భార్యకు ఉండాల్సిన ముఖ్య లక్షణం ఇక్కడ కన్పిస్తుంది.

అదే సమయంలో కుంటబ క్షేమాన్ని, దాని పట్ల గల ప్రేమను, బంధుజనుల మధ్య ఉండాల్సిన బాంధవ్యాల్ని వ్యక్తం చేస్తుంది.

సుగ్రీవో విపులగ్రీవో మహోబన్ధుర్మతస్తవ
భ్రాతృ సౌహృదయాలమ్బనాన్యా గతిరిహస్తి తే.

(నీకు సుగ్రీవుడి కంటే గొప్ప బంధువుల వేరొకడు లేడు. అతడి పట్ల సోదరి ప్రేమ చూపించు అతణ్ణి సుఖపడనీ, నువ్వు క్షేమంగా ఉండు. ప్రస్తుతం అంతకు మించి నీకు వేరొక మార్గం లేదు)

యది తే మత్రియం కార్యం యది చావైషి మాం హితామ్
యాచ్యమాన: ప్రియత్వేన సాధు వాక్యం కురుష్యమే.

నువ్వునాకు ప్రాణాధికుడైన ప్రియుడివి నాకు నీక్షేమం కావాలి. అందుకే ప్రార్థిస్తున్నాను. నేను చెప్పున్న హిత వాక్యం విను. నా మాటలు విని కోపగించుకోకు. రామిడితో విరోధం రాకుడా జాగ్రత్తపడు.ఇలా తన దగ్గర గల అన్ని మార్గాల్లో భర్తకు హితువు చెప్పింది. గూఢాచారుల వల్ల తెలిసింది చెప్పింది. బంధువుల పట్ల ఉండాల్సిన అభి మానాన్ని వివరించింది. చివరకు ప్రియమైన భార్య మాటైనా వింటాడేమోనని ప్రేమతో తన మాటను వెలిబుచ్చింది.

కాని వాలి ఆమె మాటల్లోని లోతును పరిశీలించ కుండా స్త్రీ భావనతో ఒక చులకనను మనసు నందుంచుకుని "నీ హృదయం దర్శితా తావన్మయి భక్తి స్వయాకృతా" (నా పట్ల నీకున్న ప్రేమ వలన భక్తి వల మాట్లాడావు) ఇక చాలు మిగిలిన స్త్రీలతో వెనక్కు అంతఃపురంలోకి వెళ్ళమని శాసిస్తాడు.

సమర్థుల మాటను పాటించకపోతే కలిగే నష్టమే ఇక్కడ కల్గింది. వాలి మరణ వార్తవిని విలపిస్తుంది.

సుగ్రీవస్య త్వయాభార్యా హృతా సచ వివాసితః
యత్తత్తస్య త్వయా పుష్టిః ప్రాప్తేయం ప్లవగాధిప.

(వానర రాజ! సుగ్రీవుడిని రాజ్యం నుంచి వెళ్ళగొట్టావు. అతడి భార్యను అపహరించావు. దానికి ఫలితంగానే ఇంత ఆపద వచ్చింది. నీ క్షేమంకోరి చెప్పిన మాటలు తృణీకరించి వచ్చి యీ స్థితిలో పడ్డావు.

ధర్మాన్ని పాటించకపోతే, అహంకారం వదలకపోతే ఒక్కోసారి మరణాన్ని కూడా ఎదుర్కోవలసి వస్తుందని ఆమె ధర్మ విలాపమే గుర్తు చేస్తుంది.

విలపిస్తున్న తారతో హనుమంతుడు "సుగ్రీవుడు, అంగదుడూ దుఃఖంతో దిక్కుతోచకుండా వున్నారు. ఇప్పుడు అంగదుడికి యౌవనంగా జ్యాభిషేకం చేయాలి. సింహాసనం మీద కూర్చున్నా అంగదుడిని చూస్తే నీ దుఃఖం కొంత ఉపశమిస్తుంది. అనడంతో వానర రాజ్య క్షేమం కూడా ఆమె మీద ఆధారపడ్డట్టు చెప్తున్నాడు. ఆమె లేకపోతే, ఆమె కుటుంబ సారధ్యం వహించకపోతే సుగ్రీవుడు, అంగదుడు దిక్కుతోచని వారవుతారని చెప్పడంలో ఆమె ఉనికి ఆ కుటుంబానికి, రాజ్యానికి ఎంత క్షేమమే అర్థమవుతుంది. ఒక ఒక సమర్థవంతు రాలైన స్త్రీకి ప్రతీకగా ఇక్కడ హనుమంతుడు ఆమెను చిత్రీకరించాడు.

ఆమె సామర్థ్యాన్ని కూడా వాలి చనిపోతూ సుగ్రీవుడికి వివరిస్తాడు. ఆమె సలహా రాజ్యపాలనకు ఎంతో విలువైనదని వివరిస్తాడు. ఎప్పుడూ ఆమె మాటను తృణీకరించ వద్దని ఇలా సలహా ఇస్తాడు. "తార సుషేణుడి కూతురు. ఈమె అతి సుక్ష్మమైన విషయాలను గురించి చాలా చక్కగా ఆలోచించే శక్తి గలది. హఠాత్తుగా వచ్చిపడే పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలో నిర్ణయించగల సమర్థురాలు. ఈ పని మంచిది అని యీమె నిర్ణయిస్తే మరో ఆలోచన లేకుండా ఆ పని చెయ్యవచ్చు. ఆమె అభిప్రాయం ఎప్పుడూ సరైనది. అది మారదు" అని తన అనుభవం ద్వారా ఆమె దక్షతను వివరించాడు.

"నాథా! నేను చెప్పిన మాట విని అంతఃపురంలో సుఖంగా ఉండవలిసిన వాడిని నా మాట వినకక ఇలా ఎగుడు దిగుడు నేలపై రాళ్లమీద పడి ఉన్నావా! ...." ఇలా స్త్రీకి సహజమైన శోకాన్ని ప్రదర్శిస్తూ రాముడితో తనను హత్య చేయమంటుంది. స్త్రీకి గల సహజ భావోద్వేగాలలోను తన మాట వినలేదని బాధ కన్పిస్తుంది. భర్త మొండితనానికి, అహంకారాటకి బలైన స్త్రీగా మిగులుతుంది.

రాముడికిచ్చిన మాటను మరచి కిష్కందలో సుగ్రీవుడు చాలాకాలానికి మళ్ళీ దొరికిన రాజభోగాలను తృప్తిగా అనుభవిస్తున్నాడు. తన భార్య రుమ, సౌందర్యవతి తార లభించడంతో రాజ్య భారమంతా మంత్రులకు వదిలేసి స్త్రీలతో ఏకాంతంగా గడుపుతువ్నడు. మంత్రులకు ధర్శనాన్ని కూడా నిరాకరిస్తున్నాడు. ఒకరోజు హను

మంతుడు రాముని గడువును గుర్తుచేసాడు. అన్ని దిక్కులలోని వానరసైన్యాలను వెంటనే కిష్కింధకు చేరమని ఆజ్ఞాపించు అని చెప్పి అంతఃపురంలోకి పోయాడు. ఇక ఆ విషయాన్ని వదిలేసిన సుగ్రీవుడి చర్యకు రాముడు వేదన చెంది కోపాన్ని ప్రదర్శించగా లక్ష్మణుడు కోపోద్రేకంతో కిష్కింధకు బయలు దేరాడు. రాజ్యంలో లక్ష్మణుడు ప్రవేశించిన విషయం తెలుసుకున్న సుగ్రీవుడు భయపడి అతనిని ఎదర్కోవడానికి తారనే పంపుతాడు.

ఇక్కడే అర్థమతుతుంది. మనకు రాజ్యాంలో మంత్రులు, ఇతర సేనాధిపతులు, పరిపాలనాధిపతులు ఇంతమంది ఉండగా ఒక స్త్రీని లక్ష్మణుడిముందుకు పంపడంతో ఆమె వాక్చాతుర్య సామర్థ్యం, కార్యనిర్వహణ సమర్థత ఎంతటివో చెప్పకనే చెప్తాయి. అతని నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా అంతే సమర్థతతో లక్ష్మణుడిని ఆహ్వానించి ఎదుర్కొని నిలబడి శాంతపరుస్తుంది. ఆమె మాటల్లోనే ఆమె ఎంత సూక్ష్మ పరిశీలనా శక్తి, లోకజ్ఞానం కలదో మనకు అర్థమవుతుంది.

సుగ్రీవుడి పొరబాటును అంగీకరిస్తూనే లక్ష్మణుడికి కోపం తగదనే హితువును, స్వాంతన వచనాన్ని పలుకుతుంది. రాకుమారా! నువ్వు గొప్పవీరుడివి. మీరు సాధించాలనుకుంటున్న మహాకార్యంలో స్వజనుల మీదనే కోపం తెచ్చుకుంటే ఎలా? సుగ్రీవుడు చేసింది పొరబాటే అయితే దానిని అర్థం చేసుకొని ఔదార్యంతో క్షమించాలి. మీ వంటి వారు కూడా కోపానికి వశమైతే ఎలా? అని సంభాషిస్తుంది. ఎంత భోగలాలసతలో ఉన్న మీ కార్య సాధనకు అవసమరైన ప్రయత్నాలను ఇంతకముందే ఆరంభించాడనీ వివరిస్తుంది. సుగ్రీవుని కామంపట్ల లక్ష్మణుడికి ఏహ్యం కల్గుతుందేమోననే భావంతో విశ్వామిత్రుడిని గుర్తు చేస్తుంది. మేనకతో పదేళ్ళు సంసార సుఖాన్ని అనుభవించి ఒక్క రోజుగానే భావించాడు. అంతటి మహాత్ముడికే ఆ స్థితి కల్గితే వానరుడైన సుగ్రీవుడి విషయం గురించి ఇక ఆలోచించక్కర లేదనే విషయాన్ని వివరించింది.

రామకార్యం పట్ల సుగ్రీవుడికున్న ఆసక్తిని తన వాక్చాతుర్యంతో ఇలా వివరించింది.

రుమాం మాం చాఙ్గదం రాజ్యం ధనధాన్యవసూనిచ
రామ ప్రియార్థం సుగ్రీవస్తృఔదిత మతిర్మయ

(రాముడికి మేలు చేయడానికి రుమనూ, నన్ను, అంగదుడిని, ధన ధాన్యాలను, రత్నాలనూ, రాజ్యాన్ని తృణ ప్రాయంగా త్యజించగలడు) ఏ సుఖాలతో ఐతే సుగ్రీవుడు మునిగి తేలుతున్నాడో వాటన్నింటిని రాముడికోసం విడవగలడనే సందేశాన్ని లక్ష్మణుడికి విన్నవించింది. దాని ద్వారా లక్ష్మణుడికి సుగ్రీవుడి పట్ల లక్ష్మణుడికి విశ్వాసాన్ని కల్గిస్తుంది.

"లంకలో అనేక కోట్ల మంది భయంకరమైన రాక్షసులు ఉన్నారట వారినందరినీ చంపనిదే రావణుడిని చంపలేరు. సీతను పొందలేరు. ఇదంతా రాముడు ఒక్కడూ చేయగలగినది కాదు. సుగ్రీవుడు చేయగలిగినది కాదు. అందుకే కోట్లమంది వానరవీరులను పిలుస్తున్నారు.

సుగ్రీవుడి తప్పును ఎత్తి చూపుతూనే వానర రాజుల అభిజాత్యం, ఆత్మ గౌరవాన్ని కాపాడుతుంది. సుగ్రీవుడి సాయం లేనిదే రాముడు సీతను చేరుకోలేడని రక్షేచలేడని హెచ్చరిస్తుంది. వానరసైన్య సహాయం అనివార్యమనే విషయాన్ని స్పష్టం చేస్తుంది. ఇంతలోనే స్త్రీత్వాన్ని ప్రదర్శిస్తూ 'అసలు అంత కోపంతో రక్తంలా ఎర్రగా ఉన్న నీకళ్ళను చూచి మా వానర స్త్రీలంతా భయ పడుతున్నారు. వాలికి పట్టిన గతే సుగ్రీవుడికి పడుతుందని బెంబేలు పడుతున్నారని" అంతలోనే తాను భయాన్ని ప్రదర్శిస్తూ లక్ష్మణుడి పట్ల వినయాన్ని ప్రదర్శించడం తారకే చెల్లుతుంది. తారను దాటి సుగ్రీవుడిని చేరేటప్పటికి లక్ష్మణుడిని ఒక సౌమ్య మూర్తిగా తన మాటలతో మార్చేసిన విజ్ఞురాలు.

విజ్ఞత, సమయస్ఫూర్తి, ధర్మం, ఆత్మ గౌరవం కలది.

మాటను స్పష్టంగా ధైర్యంగా చెప్పగలిగే వివేకం కలగలది. నేటి పాలనా రంగ, సంస్థల అధికారులకు ఒక మంచి ప్రధాన కార్యనిర్వహణాధికారిగా తార మార్గదర్శకం వహించగలదు.

**ఆధార గ్రంథాలు :**

1. ఉషశ్రీ రామాయణం- తిరుమల తిరుపతి దేవస్థానంల ప్రచురణ
2. వాల్మీకి రామాయణం-తత్త్వ దర్శనం. - డా॥ఎమ్.జి.పి. శ్రీరామచంద్రమూర్తి.

❀ ❀ ❀

మార్చి 2022

అంతర్జాల జాతీయ సదస్సు
3 - 4 మార్చి 2022

భావవీణ ప్రత్యేక సంచిక

# తెలుగు సాహిత్యం - మహిళ






## ప్రభుత్వ డిగ్రీ కళాశాల : చేబ్రోలు

(ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాల)
చేబ్రోలు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. ఇండియా.



## శ్రీ వై.కె.ఆర్ & కె ప్రభుత్వ డిగ్రీ కళాశాల : కోవూరు

(విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాల)
కోవూరు, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్, ఇండియా.